ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆవిష్కరణలు, డీప్ టెక్నాలజీలు, స్టార్టప్‌లు, MSME లు ప్రపంచవ్యాప్తంగా పోటీపడే తయారీ రంగం భారతదేశ తదుపరి ఆర్థిక వృద్ధి దశను నడిపిస్తాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయెల్ అన్నారు.
2. దేశంలో క్షయవ్యాధి కేసులలో 21 శాతం తగ్గుదల నమోదయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు.
3. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడలలో పురుషుల 100 మీటర్ల టి47 ఫైనల్‌లో పారా అథ్లెట్ దిలీప్ మహాదు గావిట్ స్వర్ణం సాధించగా, మహమ్మద్ బాసిల్ రజతం కైవసం చేసుకున్నారు.

--------------------------------

**GOYAL-JRD TATA LECTURE**

ఆవిష్కరణలు, డీప్ టెక్నాలజీలు, స్టార్టప్‌లు, MSME లు ప్రపంచవ్యాప్తంగా పోటీపడే తయారీ రంగం భారతదేశ తదుపరి ఆర్థిక వృద్ధి దశను నడిపిస్తాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయెల్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 22వ జె.ఆర్.డి. టాటా స్మారక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన.... నాణ్యత, ఆవిష్కరణ, పోటీతత్వం ద్వారా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు ప్రపంచ ఆదరణ పొందేలా ప్రయత్నించాలని అన్నారు. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి లక్ష కోట్ల రూపాయల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల నిధులు, ఇండియాAI మిషన్, రెండవ సెమీకండక్టర్ మిషన్‌తో సహా అనేక కార్యక్రమాల గురించి మంత్రి

వివరించారు. ఈ కార్యక్రమాలు దేశంలో ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని, టెక్నాలజీల అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారు.

**NSD**

-----------------------

**NADDA - TB ELIMINATION**

క్షయవ్యాధి నిర్మూలన కోసం 'జన్ ఆందోళన్'కు నాయకత్వం వహించాలని పశ్చిమ బెంగాల్‌కు చెందిన పార్లమెంటు సభ్యులను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా కోరారు. న్యూఢిల్లీలోని ఎక్స్ టెండెడ్ పార్లమెంట్ హౌస్ అనెక్స్ లో పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా పశ్చిమ బెంగాల్ ఎంపీలతో ఆయన ఒక సమావేశానికి అధ్యక్షత వహించారు. గ్లోబల్ వేగంతో పోలిస్తే దాదాపు రెట్టింపు వేగంతో, భారతదేశంలో క్షయవ్యాధి కేసులలో 21 శాతం తగ్గుదల నమోదయినట్లు, చికిత్స కవరేజ్ రేటు 92 శాతానికి చేరుకున్నట్లు నడ్డా వెల్లడించారు. 2030 నాటికి క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని, ముందస్తు గుర్తింపును జిల్లా స్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆయన ఎంపీలను కోరారు. అలాగే, భారతదేశ క్షయవ్యాధి నిర్మూలనలో స్వదేశీ ఆవిష్కరణలు, AI-ఆధారిత రోగనిర్ధారణ, మెరుగైన రోగుల మద్దతు కీలక చోదకాలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**REV NEW LS - EXAM BILL PASSED**

లోక్‌సభ 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, 2026'ను ఆమోదించింది. ఈ బిల్లు 2024 నాటి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించబడింది. ఈ చట్టంలో నేరస్థులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, పది కోట్ల రూపాయల వరకు జరిమానా, దోషుల ఆస్తుల జప్తు వంటి కఠినమైన శిక్షలతో కూడిన పలు కీలక నిబంధనలను చేర్చారు. కేసులను వేగంగా పరిష్కరించడానికి వీలుగా, రోజువారీ విచారణ కోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ చట్టం సూచిస్తోంది. అంతేకాకుండా, పోలీస్

స్టేషన్‌లో సమాచారం నమోదైన తేదీ నుండి రెండు నెలల లోపు నేరాలపై దర్యాప్తు పూర్తి చేయాలి. చార్జ్ షీట్ దాఖలు చేసిన మూడు నెలల లోపు విచారణలను ముగించాల్సి ఉంటుంది. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానమిస్తూ, చట్టాన్ని మరింత కఠినతరం చేయడానికి, వేగవంతమైన న్యాయాన్ని అందించడానికి ఈ సవరణను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కొత్త బిల్లు విద్యార్థులు, యువత సంక్షేమాన్ని కాపాడటంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని ఆయన అన్నారు. వివిధ పార్టీల పాలనలో ఉన్న పలు రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ సంఘటనలు జరిగాయని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు.

**S/B – JITENDRA SINGH**

చర్చలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలో విద్యావ్యవస్థ ఇప్పుడు చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. నీట్-యూజీ పరీక్ష నిర్వహణకు చేసిన ఖర్చు దేశ విద్యా బడ్జెట్ కంటే ఎక్కువని ఆరోపించారు.

**S/B – RAHUL GANDHI**

**NSD**

------------------------

**VAISHNAW - EXAM BILL**

లోక్‌సభలో ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ అమెండ్‌మెంట్ బిల్లు, 2026 ఆమోదం పొందిన సందర్భంగా విద్యార్థులకు, యువ ఆశావహులకు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అభినందనలు తెలిపారు. పరీక్షల్లో జరిగే అక్రమాలకు వ్యతిరేకంగా ఈ బిల్లు కఠినమైన చర్యలను తీసుకువస్తుందని పేర్కొన్నారు. పరీక్షల్లో పారదర్శకతను, నిష్పక్షపాతతను కాపాడేందుకు ఈ బిల్లు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, పటిష్టమైన దర్యాప్తు యంత్రాంగాలతో మరింత కఠినమైన శిక్షలను ఖరారు చేసిందని ఆయన తెలిపారు.

**NSD**

------------------------

**IMD-WEATHER**

మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఈశాన్య భారతదేశం, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, మాహే, కొంకణ్, గోవా, పంజాబ్, పశ్చిమ బెంగాల్ సిక్కింలలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ  కాశ్మీర్, లద్దాఖ్, లక్షద్వీప్‌లలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని IMD తెలిపంది. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, కొంకణ్,  గోవా, లక్షద్వీప్, మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**FUR. REV. CWG MEDALS**

కామన్వెల్త్ క్రీడలలో పారా అథ్లెటిక్స్ విభాగంలో భారత్ చరిత్ర సృష్టించింది. పురుషుల 100 మీటర్ల టి47 ఫైనల్‌లో దిలీప్ మహాదు గావిట్ స్వర్ణం సాధించగా, మహమ్మద్ బాసిల్ రజతం కైవసం చేసుకున్నారు. ఈ హోరాహోరీ పోరులో గావిట్ 10.71 సెకన్ల టైమింగ్‌తో ప్రథమ స్థానంలో నిలవగా, బాసిల్ 10.83 సెకన్లతో రెండవ స్థానంలో నిలిచారు. ఇంగ్లండ్‌కు చెందిన కెవిన్ శాంటోస్ 10.85 సెకన్లతో కాంస్య పతకం సాధించాడు. పురుషుల లాంగ్ జంప్‌లో లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ రజత పతకం గెలుపొందాడు ఈ రజత పతకంతో మురళీ శ్రీశంకర్ కామన్వెల్త్ క్రీడలలో రెండు పతకాలు సాధించిన మొదటి భారతీయ పురుష లాంగ్ జంపర్‌గా గుర్తింపు పొందారు. భారత్ మూడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, మూడు కాంస్యాలతో సహా మొత్తం 15 పతకాలతో పట్టికలో ఎనిమిదవ స్థానానికి చేరుకుంది.

**NSD**

------------------------

**SCINDIA-IMC THEME LAUNCH**

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా న్యూఢిల్లీలో 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' 2026 10వ ఎడిషన్ ను ప్రారంభించారు. ఆసియాలోనే అతిపెద్ద డిజిటల్ టెక్నాలజీ వేదిక అయిన ఈ సదస్సు అక్టోబర్ 7 నుండి 10 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది. టెలికాం శాఖ, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న IMC 2026, భారత్ డిజిటల్ పరివర్తన తదుపరి దశను రూపుదిద్దడానికి ప్రపంచ టెక్నాలజీ దిగ్గజాలు, టెలికాం ఆపరేటర్లు, ఇన్నోవేటర్లు, స్టార్టప్‌లు, ఇన్వెస్టర్లు, పరిశోధకులు, విధానకర్తలను ఒకచోట చేర్చనుంది.

**NSD**

**-----------------------**

**SHUKLA** **MP-I**
**30.07.2026**

**GOYAL-JRD TATA LECTURE**

Commerce and Industry Minister Piyush Goyal has said that innovation, deep technologies, startups, MSMEs and globally competitive manufacturing will drive India's next phase of economic growth and help realise the vision of a developed India by 2047. Addressing the 22nd J.R.D. Tata Memorial Lecture in New Delhi, Mr Goyal said the country must strive for excellence and ensure that Made in India products earn global respect through quality, innovation and competitiveness. The Minister highlighted several initiatives to promote innovation, including the one lakh crore rupee Research, Development and Innovation Fund, the IndiaAI Mission and the Second Semiconductor Mission. He said these initiatives will further strengthen country's innovation ecosystem and accelerate the development of emerging technologies.

**[BYTE-PIYUSH GOYAL]**

Mr Goyal said the Government is creating an enabling business environment by reducing compliance burden, decriminalising outdated laws and improving the ease of doing business. He added that skill development should become an industry-led movement, supported by the Government

through an enabling ecosystem. The Minister noted that India continues to remain the world's fastest-growing major economy despite global uncertainties.

Calling upon industry to invest more in research, innovation and skill development, Mr Goyal urged entrepreneurs and investors to support home-grown deep-tech startups at an early stage and help them move from innovation to commercialisation and global scale. The Commerce and Industry Minister also paid tribute to J.R.D. Tata, saying his vision of excellence, innovation and nation-building continues to inspire Indian industry. He expressed confidence that these values will help realise the vision of a developed India by 2047.

**CB/ROHAN/ANUPAM/0448**

**SHUKLA MP-II**
**30.07.2026**

**FUR. REV. CWG MEDALS**

India scripted history in para athletics at the Commonwealth Games, securing a historic one-two finish in the men's 100m T47 final as Dilip Mahadu Gavit won the gold and Mohammed Basil Morssinganakath claimed the silver. Gavit clocked a Games record and season-best time of 10.71 seconds to take the top spot, while Basil produced his season-best 10.83 seconds to finish second in a closely-fought race. England's Kevin Santos completed the podium with 10.85 seconds to win bronze. **These medals were India's third medals of the day after long jumper Murali Sreeshankar had earlier opened the day's account with a silver in the men's long jump. The silver medal also made Sreeshankar the first Indian men's long jumper to win two Commonwealth Games medals.** The gold was India's third at the Glasgow Commonwealth Games, following Mirabai Chanu's victory in the women's 48kg weightlifting event and Sharmila Dhankar's triumph in the women's shot put F57 para athletics category. The three medals lifted India to eighth spot in the standings with overall tally to 15 medals - three gold, nine silver and three bronze.

**IANS/PTI/CB/ANI/0417**

**JEETENDRA:BHUVNESH NP 29.-07.2026**

**NADDA - TB ELIMINATION**

Union Health Minister JP Nadda has called upon Members of Parliament from West Bengal to lead Jan Andolan for Tuberculosis elimination. He chaired a meeting today with the MPs from West Bengal on the sidelines of the Monsoon Session of Parliament at the Extended Parliament House Annexe in New Delhi. Mr Nadda highlighted that India has recorded a 21 percent decline in TB incidence, nearly double the global pace, with a treatment coverage rate of 92 percent. The Minister urged the MPs to strengthen community participation, early detection and district-level monitoring to achieve TB elimination by 2030. He also highlighted indigenous innovations, AI-enabled diagnostics and enhanced patient support as key drivers of India's TB elimination journey.

**Suparna/2240HRS**

**SANJIO EP-I 29-07-2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast very to extremely heavy rainfall tomorrow at places over Madhya Maharashtra and West Madhya Pradesh. Moderate to heavy rainfall is also expected tomorrow over parts of north-east India, Coastal Karnataka, East Madhya Pradesh, Rajasthan, Gujarat, Himachal Pradesh, Kerala and Mahe, Konkan, Goa, Punjab, South Interior Karnataka, Sub Himalayan West Bengal and Sikkim. IMD also predicted heavy rainfall over Delhi, Haryana, Chandigarh, Chhattisgarh, Jammu and Kashmir, Ladakh, and Lakshadweep. According to the Met Department, thunderstorm and lightning are expected tomorrow in places over Andaman and Nicobar Islands, Coastal Andhra Pradesh, Interior Karnataka, Kerala, Mahe, Konkan and Goa, Lakshadweep, Maharashtra, Tamil Nadu Puducherry, Karaikal and West Madhya Pradesh.

**<<<>>> PRIYA/BHANU/2030**

**SHUKLA MP-I 30.07.2026**

**SCINDIA-IMC THEME LAUNCH**

Union Minister for Communications Jyotiraditya Scindia has launched the theme for the 10th edition of the India Mobile Congress (IMC) 2026 in New Delhi. The 10th edition of Asia’s largest digital technology forum will

be held from 7 to 10 October in New Delhi. Organised by the Department of Telecommunications (DoT) and the Cellular Operators Association of India (COAI), IMC 2026 will bring together global technology leaders, telecom operators, innovators, startups, investors, researchers and policymakers to shape the next phase of India’s digital transformation.

Speaking on the occasion, Mr Scindia said, the theme, 'Scale without Boundaries', reflects India’s ambition to take its telecom innovations, technologies and digital solutions beyond national borders for global benefit. He said the next phase of India’s telecom journey should focus on exporting home-grown innovations and shaping global technology standards. Mr. Scindia said, nearly 500 million people have been connected to 5G services within two-and-a-half years through investments of about 4.5 lakh crore rupees and the rollout of around five lakh telecom towers. He expressed confidence that 6G technology will integrate physical, digital and intelligence ecosystems, with India aiming to become a global leader in the field.

The Minister also said the 10th edition of IMC is anchored around four key pillars, Srishti (Building the Future), Suraksha (Strengthening Trust), Sashakt (Expanding Opportunities) and Samvardhan (Fueling Growth), reflecting India’s vision of building a digitally empowered, secure and growth-oriented future.

**[Byte- JYOTIRADITYA SCINDIA]**

**CB/ISHANI/PRIYA/0436**

**SANJIO** **EP I**
**29.7.26**
**VAISHNAW - EXAM BILL**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has congratulated students and young aspirants over the passing of The Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026, in Lok Sabha today. In a social media post, Mr Vaishnaw the bill will bring stringent measures against exam malpractices. He added that the bill has further ensured stricter punishments with fast-track courts and stronger investigative mechanisms to uphold fairness and transparency.

**<><>ROHAN/ANUPAM/2054**